GOLKONDA PATRIKA
HYDERABAD, Dt.

చందా వివరాలు:		సంపుటము	10
సంవత్సరానకు	రు. 25-0-0	సంచిక	29
అర్ధ "	13-0-0	పేజీలు	4
మూడుమాసాలకు	6-12-0	విడిప్రతిక	0 1-0

హైద్రాబాద్ 5 - 2 - 1957 మంగళవారము

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 Reg H 45.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

అమ్మకము
విద్యాశాఖాధికారికి పాఠశా
ర్పించ వలసిన నెలసరి పట్టిక ఫా
మాహా) ఇంగ్లీషు భాషలో మా
మేనేజ
గోలకొండ పత్రిక.

పోటీలేకుండా 3 లోకసభ, 4 అసెంబ్లీస్థానాల్లో కాంగ్రెస్ గెలుపు

బేగంబజారునుండి శ్రీ జె. వి. వనపర్తినుండి శ్రీ పద్మనాభరెడ్డి, వికారాబాదునుండి లక్ష్మీబాయమ్మగార్ల విజయం

కాశ్మీర్‌కు హాని జరగనివ్వం

పండిట్ పంత్ ఉద్ఘాటన

కాన్పూర్, ఫిబ్ర 3

ఏమి జరిగినాగాని కాశ్మీర్ విషయాన్ని భారత ప్రభుత్వం నడిపించలేకని కేంద్ర హోం మంత్రి పండిట్ గోవింద వల్లభ్ పంత్ నేడిక్కడ అన్నారు.

పూల్‌బాగ్‌లో ఒక పెద్ద ఎన్నికల సభలో ప్రసంగిస్తూన్న పండిట్ పంత్ కాశ్మీర్ అభివృద్ధికి భారత ప్రభుత్వం కాలద్రవ్య ఎంతో సహాయపడ్డదన్నారు. కాశ్మీర్ అన్ని విధాలా భారతదేశ అంతర్భాగమే.

ప్లెబిసైట్ పేరుతో కొన్ని దేశాలు కాశ్మీర్‌లో కలకల్ని తీసుకొస్తున్నవని పండిట్ పంత్ అన్నారు. స్వేచ్ఛాయుతమైన ప్లెబిసైట్ కావాలని కోరికలు అనాయి, శత్రుత్వం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా కాశ్మీర్ సాధించిన అభివృద్ధి కొన్ని దేశాలకు కంటగింపుగా ఉంది. ఎమైనా ఆ అభివృద్ధిని తగ్గిపోకుండా కాపాడాలని భారతదేశం వాంఛిస్తు

ఆజాద్ కాశ్మీర్ విషయాన్ని ప్రస్తావించి ఆజాద్ (స్వేచ్ఛ) కాశ్మీర్ అంటే స్వేచ్ఛ కోరబడిన కాశ్మీర్ అని అర్థమని ఆయన అన్నారు. అక్కడి ప్రజలకు బయట జరిగిన సంఘటనలేవీ తెలియవు.

విభేదాలు విస్మరించి ఐక్యతతో సంస్థను బలపర్చండి

కాంగ్రెసు కార్యకర్తలకు పండిట్ పంత్ విజ్ఞప్తి

కాన్పూర్, ఫిబ్ర 4

తమలోని విభేదాలను విస్మరించి కాంగ్రెసు సంస్థను బలపరచడానికి ఐక్యతతో కృషిచేయవలసిందిగా కేంద్ర హోం మంత్రి పండిట్ గోవింద వల్లభ్ పంత్ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

సంస్థకు కార్యకర్తలు మూలస్తంభాలు వంటివారు అయినప్పటికీ కార్యకర్తలు సమర్థతతో, నిజాయితీతో పనిచేసినగాని ఏ సంస్థ పురోగమించలేదని ఆయనన్నారు.

జిల్లాలు అభిమాన కాంగ్రెసు కార్యకర్తలు కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేయడానికి ఆయన తన విచారాన్ని తెలిపుచ్చారు.

జనవరి ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలతో నన్నిహిత సంబంధాలు కల్గించుకొని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను వారికి నచ్చజెప్పాలని ఆయనన్నారు. కాంగ్రెసు సంస్థ ప్రజలకు చేస్తున్న సేవను వారికి వివరించాలి.

నాగరకర్నూలు [రి] సీటు కాంగ్రెస్ కైవసమే

కాంగ్రెసు విజయాలతో ఎన్నికల కోలాహల ప్రారంభం

హైదరాబాదు, ఫిబ్రవరి 4

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నగరంలోని బేగంబజారునియోజకవర్గంనుండి విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ జె.వి.నరసింగరావుగారు ఆయనతో పోటీచేస్తున్న అభ్యర్థులందరితో ఉపసంహరించుకొనుటతో పోటీలేకుండా యెన్నికైనట్లు ప్రకటింపబడింది.

వికారాబాద్ నియోజకవర్గంనుండి లోకసభకు శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారుకూడా పోటీలేకుండా యెన్నికైనట్లు కాంగ్రెస్ వర్గాలద్వారా తెలుస్తున్నది.

వనపర్తినుండి శ్రీపద్మనాభరెడ్డిగారు (కాం) కూడా పోటీలేకుండా యెన్నికైనట్లు కాంగ్రెస్ అధికారవర్గాలద్వారా తెలుపబడింది. నాగరకర్నూలు రిజర్వుస్థానంనుండి శ్రీమహేంద్రనాథ్ గారు (కాం) పోటీలేని యెన్నిక ఖాయమేనని కూడా తెలుస్తున్నది. ఇక్కడ కాండిడేట్లు అభ్యర్థితప్ప వేరేపోటీ లేదు.

కాగా లోకసభకు మూడు స్థానాలు, అసెంబ్లీకి నాలుగు స్థానాలు కాంగ్రెస్ పోటీ లేకుండా గెల్చుకోవడంతో జనరల్ యెన్నికల రంగస్థలం సుసజ్జితమౌతున్నది.

పార్లమెంటుకు రాజమండ్రినుండి కల్నల్ డి-ఎస్- రాజు, చిత్తూరు(రి) నుండి గంగాధరశివ, అసెంబ్లీకి కాన్ స్వాడనుండి శ్రీమతి ఎల్లాప్రగడ నీలాకుమారిగార్లు పోటీలేకుండా ఎన్నికైనట్లు యీవరకే గోలకొండపత్రిక పాఠకులకు విదితమే.

వీటితో ఉపసంహరణల గడువు ముగిసింది కాగా అందినవార్తల ప్రకారం ఎన్నికల రంగంలో 105 అసెంబ్లీ స్థానాలకు 491 మంది, 43 పార్లమెంటరీ స్థానాలకు 180 మంది నిలిచారు. హైదరాబాద్, వరంగల్, పార్లమెంటరీ నియోజకవర్గాలలో నామినేషన్ల పరిశీలన యింకా తేలలేదని ఎ.ఎన్-ఎస్- విలేఖరి తెలుపుతున్నాడు.

హైద్రాబాద్ నగరం

ఉపసంహరణ అనంతరం హైద్రాబాద్ నగర నియోజకవర్గాలలో ఎన్నికల పోటీ పరిస్థితి ఈ విధంగా ఉంది:

హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి శ్రీ వినాయక రావు విద్యాలంకార్ (కాం) తో పాటు కిషన్‌చంద్ (ఎ-పి.) పి-ఎస్-పి, జారిస్టర్ శ్రీ కిషన్ (స్వ) లు పోటీ చేస్తున్నారు.

అసెంబ్లీ స్థానాలకు బేగంబజార్ నియోజక వర్గంనుండి శ్రీ వినాయక్ లాల్ పిట్టి నామినేషన్ తోసివేయబడి జార్జి దేశప్రకారం అఖరుక్షణంలో సోషలిస్టు అభ్యర్థి టి- గోవింద సింగ్ యితర స్వతంత్ర) అభ్యర్థులు ఉపసంహరించుకొన్నందున కాంగ్రెస్ అభ్యర్థి మంత్రి) శ్రీ జె- వి- నరసింగ రావుగారు పోటీ లేకుండా ఎన్నుకోబడినట్లే. ఈ నియోజకవర్గంలో శ్రీ బద్రీ విశాల్ పిట్టి, బుగ్గారం నుండి శ్రీ వెంకటేశ్వర రావుల నామినేషన్లు తోసివేయడంపై సోషలిస్టుపార్టీ దరఖాస్తులు పెట్టి కోర్టులో తేల్చుకోదలుస్తున్నట్లు పార్టీ కార్యకర్త శ్రీ జె. ఆర్. గోపాల్‌రావు ఒక ప్రకటన చేశారుకూడా. అందువల్లనే తన్న అభ్యర్థి గోవిందసింగ్‌ను కూడా ఉపసంహరించుకోవలసిందని ఆదేశించారట.

ఇక అసెంబ్లీ నియో[illegible]లో మంత్రి శ్రీ వి- [illegible] గారితో ఒక పి- ఎస్- పి- [illegible] స్వతంత్రులు పోటీ పడుతున్నారు. విరిలో వందేమాతరం [illegible] రావు (స్వ), అబ్దుల్ గఫూర్ (ఎం- ఎస్- ఏ)- మాజీ పి- డి- ఎఫ్- (స్వ) లు కలరు.

ముషీరాబాద్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తూరి సీతయ్య గుప్త గారు విశాలాంధ్ర వాదిగా పోటీచేయడం నుండి తప్పించేశారని పి- డి- ఎఫ్- వారు తమ అభ్యర్థి జగజీవన ప్రసాద్‌ను ఉపసంహరించ దేశారు. కాబట్టి శ్రీ కె. సోమయ్య (పి- ఎస్- పి-) తో నేను పోటీ జరుగుతుంది.

సుల్తాన్ బజార్ సీటుకు నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి- కె- నాయక్‌తో పి- ఎస్- పి- ఇరువురు స్వతంత్రులు పోటీకి ఉన్నారు.

డా॥ జయసూర్య ఇక్కడ ఉపసంహరించు తున్నారు.

హైకోర్టు నియోజకవర్గంలో శ్రీ గోపాలరావు ఎక్బోటేతో డా॥ జయసూర్య, ఉస్మాన్ పుసింగ్ లతో పాటు ఏడుగురు పోటీపడుతున్నారు.

మలక్‌పేటస్థానం నుండి మాజీనగర డిప్యూటీమేయర్ అహ్మదలీఖాన్‌తో నయ్యద్ హసన్ (స్వ), శ్రీమతి ఖుదీజా అలం (పి-డి-ఎఫ్), బి-ఎస్- శర్మ (స్వ) పోటీచేస్తున్నారు.

యాకుత్‌పురాలో కూడా ముక్కోణపు పోటీఉంది. మహబూద్జీ అహమద్ ఖాన్‌తో ఖుర్షీద్ హుసేన్ (పి-డి-ఎఫ్), శ్రీమతి సాదత్ జహాన్ రజ్వీ (అన్నలిస్టు-స్వ) పోటీపడుతున్నారు.

పత్తర్‌గట్టీలో మూడు రాజకీయ పక్షాలూ ముక్కోణపు పోటీలో నిలిచాయి. శ్రీమతి మీనాక్షి లేగంతో అక్తర్ హుసేన్ (పి-డి-ఎఫ్), రామమూర్తి నాయుడు (పి-ఎస్-పి) పోటీ చేస్తున్నారు.

సికింద్రాబాద్ నగరం

సికింద్రాబాద్ నగర నియోజకవర్గంనుండి శ్రీ కె-ఎస్- నారాయణ్ (కాం) తో జె- బాంకటేశం [పి-ఎస్-పి] బి. మల్లికార్జునరావు [స్వ], ఎస్- రాములింగం [స్వ] పోటీ ఉన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంటు నుండి అలెగ్జాండర్ [స్వ] ఉపసంహరించుకోగా పోటీలో బి-బి-[illegible] మూరి [illegible] పి- జ [illegible] పి-ఎస్- [illegible] నలిచారు.

ఆంధ్ర లో

చిత్తూరు నియోజకవర్గం నుండి పార్లమెంటుకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ పోటీలేకుండా ఎన్నికాకారని భావించబడుతుండగాని ఉపసంహరణలు జరుగనందున ఈ స్థానములో ఆయనతో ముగ్గురు స్వతంత్రులు పోటీ ఉన్నట్లే.

నెల్లూరు ద్విసభ్య పార్లమెంటరీ స్థానంనుండి కాంగ్రెసు, స్వతంత్రుల మధ్య నేరుగా పోటీ జరుగుతుంది.

మార్కాపూర్ సీటుకు సి-హెచ్- భావిరెడ్డి [కాం]తో జి. యల్లయ్యదొరెడ్డి [కమ్యూ], ఎస్- సుబ్బారాయుడు [స్వ] పోటీ చేస్తున్నారు. కమ్యూ డమ్మీ విరమించారు.

మిగిలిన సీట్లన్నింటి వివరాలు ఈ రాత్రికి అధికారికంగా అందలేదు.

శ్రీశైల పునరుద్ధరణ

మైసూరు మహారాజా చేయూతకై ప్రయత్నించడానికి తలంపు

హైదరాబాద్, ఫిబ్ర 4

శ్రీశైల పునరుద్ధరణనంతరం నిన్న రాష్ట్ర ఎండోమెంట్లు మంత్రి శ్రీ గర్గంటి వెంకటరెడ్డినాయుడు అధ్యక్షతన సమావేశమై దేవాలయ పునరుద్ధరణకు 30 లక్షల రూపాయలను, హిందూమత ప్రచారానికై మండితులను, దేశికులను, ప్రచారకులను నియమించేందుకు 20 లక్షలను కేటాయిస్తూ నిర్ణయించింది.

శివరాత్రి పర్వదినమున దేవాలయము వద్దకు కార్లు, బస్సులు, ఇతర శకటాలు చేరేట్లు అనుమతించుటకు ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని నిర్ణయించబడింది. యాత్రికులకు నీరు సమకూర్చుటకై కాలువ టాంకర్లు కూడా అభ్యర్థింపబడినాయి.

శ్రీశైల దేవాలయ పునరుద్ధరణ విషయంలో సాంఘిక సేవాశాఖ మంత్రి, వ్యవసాయ మంత్రి, ఎండోమెంట్ల మంత్రి, మైసూరు ముఖ్యమంత్రి గార్ల సహాయంతో మైసూరు మహారాజా చేయూతకు కూడా పునరుద్ధరణ నకు ప్రయత్నించ తలపెట్టింది.

శ్రీ దేశముఖ్ ప్రసంగం

వ్యవసాయ పరిశోధనా కేంద్ర స్వర్ణోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ వంజాబ్ రావు దేశముఖ ఈక్రింది విధంగా మాట్లాడారు:

"ఆంధ్ర [illegible] యిలాంటి స్వర్ణోత్సవాలు జరుపడం [illegible] సంతోషమైంది. నేను కూడా సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన వాడినే. చరిత్రాత్మకంగా గాని, సాంఘికంగాగాని ఆంధ్రులకు, మహారాష్ట్రులకు సంబంధాలు అదినుంచి వున్నాయి.

ఆంధ్రులు అన్నివిధాల ఆదర్శవంతులుగా వుంటారని అందరికి తెలిసిన విషయమే. బ్రిటిషువారు తెలుగు దేశం విస్తృతను ఓర్వలేక ముక్కలుముక్కలుగా విభజించి వెళ్ళితే మరల ఈనాడు చరిత్రలో జరుగని భాషా రాష్ట్రాలను ఏర్పరచుకొని విశాలాంధ్రను స్థాపించుకొన్నారు. కనీసం మూడు సంవత్సరాలైనా కాలేదు. ఆంధ్ర రాష్ట్రం వచ్చి, కాని అన్నివిధాల అభివృద్ధి జరిగిందనడం అతిశయోక్తి కాదు.

ఆంధ్రలో నాయకత్వ సమస్య ప్రస్తావన

తర్వాత ఆంధ్రప్రదేశ్ నాయకుని ఎన్నికను గురించి యిలా ప్రస్తావించారు.

"ఆంధ్రదేశంలో నాయకులు చాలమంది వున్నారు. ప్రతి సారి నాయకుని ఎన్నిక విషయాల్లో తగాదాలు ఆంధ్రలో వస్తాయని కేంద్రంవారికి కూడా తెలిసిపోయింది. ఆంధ్రులుమాత్రం ఎన్నడు తగాదాలు పడ్డా బాగావరణానికి సరిపోయే నాయకున్ని మాత్రం సరిగ్గా పరుయానికి ఎన్నుకొంటారు. ఇప్పుడు వ్యవసాయానికి, "పంట అభివృద్ధికి సరిపోయే రైతుబిడ్డయైన శ్రీ సీలం సంజీవరెడ్డిగారిని ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రిగారు నీటి పారుదలను గురించి, శ్రీ పి. తిమ్మారెడ్డిగారు వ్యవసాయాన్ని గురించి రాత్రింబవళ్ళు కృషిచేస్తేనారు.

మనకున్న రాజ్యంవచ్చాక మొదటి పంచవర్ష ప్రణాళిక ద్వారా 5 కోట్ల పంటవుండే దేశంలో యిప్పుడు 6న్నర కోట్లు పండుతున్నది- అనగా ఒక సంవత్సరానికి 1 కోటి 30 లక్షలటన్నుల పంటను అభివృద్ధి చేసుకున్నామని రు. 520 కోట్లు ఆదనంగా పండించుకోవడము మొత్తం 5సంవత్సరాలకు రు. 2,000 కోట్లు ధాన్యాన్ని ఎక్కువ పండించామని డా॥ దేశముఖ్ వివరించారు. దీనికి కారణం రైతుల అంకిత కృషియే అని ఆయనన్నారు.

ఇప్పటివరకు రైతు సమస్యలు లేవు. దేశములోని ప్రతిక్షేత్రం పోషిస్తాను రైతులకు ప్రభుత్వం అన్నిసౌకర్యాల సహాయం చేస్తే, రైతు మిలాంటి భాగ్యమయినా చేసేందుకు సిద్ధపడతాడు. కానినెలకు రు. 100 తీసివుంచాడంటే సంఘటన విగ్రహపరిరక్షణమై కొన్నివసులు చేయవచ్చును అని ఆయన సూచించారు.

తర్వాత వ్యవసాయశాఖాధికారి శ్రీ వి- జి. నాయుడుగారు వందన సమర్పణం చేశారు- అనంతరం కమ్యూనిటీవారు వినోదప్రదర్శనాలు చూపించారు. పంటలు పండించిన రైతులకు వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు బహుమతులు అందించారు.

పిమ్మట కేంద్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ వంజాబ్ రావు దేశముఖ్ కర్నూలు, హైద్రాబాదుల ద్వారా న్యూఢిల్లీ వెళ్ళారు.

శ్రీసంజీవరెడ్డి ప్రసంగం

ఈ స్వర్ణోత్సవంలో అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ఆదాయం ఎక్కువవస్తేనే అభివృద్ధిపనులు చేయవచ్చును- పన్నులు ప్రభుత్వం వేయాలంటే రైతులపైనవేయాలి కాబట్టి ఇర్రిగేషన్ పథకాన్ని వాడిన భూస్వాములపై పన్నువిధించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదు- మరి ఇటు రైతుకుగాని, అటు పేదలకుగాని ప్రభుత్వం ఎలా సహాయపడుతుందో కాస్త బోధపడడంలేదు. కాని నేను మాత్రం రైతులకు చీడ ప్రణాళికానికి కేంద్రంనుండి అప్పులిప్పించి సాయపడాలని నా అభిప్రాయం.

ఆంధ్ర తుంగభద్రాపరిసరాలకు ఆనకట్ట నిర్మాణానికి రు- 30 లక్షలతో ఎస్టిమేటు చేసిన స్కీమును కేంద్రస్థానపరచేసి యిక్కడికి పంపాడు. తర్వాత కర్నూలులో మెడికల్ కాలేజీ గురించి మాట్లాడుతూ ఆయన మేము కొన్ని లక్షలు ఖర్చుపెట్టి కర్నూలులో మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మిస్తూవుంటే, యిప్పుడు కేంద్రం వారు డబ్బును యివ్వమని చెప్పారు- కాని మేము మాత్రం దానిని ఆపదలచలేదు- ఆ కాలేజీ ఆంధ్రులబిడ్డలకు, వారి విద్యాభివృద్ధికోసమై ఎన్ని అడ్డంకులు వచ్చినా సరే మేము నిర్మించగలము అన్నారు.

ప్రభుత్వపరంగా ప్రజలే, ప్రజలే ప్రభుత్వం కాని ప్రజలు నీరం రెండ్రాలు పెలకు సేవించడ్వారా దాస్తే అటు ప్రభుత్వానికి, ఇటు కుటుంబానికి సహాయపడగలరని ఆయనఅన్నారు

తర్వాత ఆయన వ్యవసాయ ప్రదర్శనలకు ప్రారంభోత్సవం చేశారు.

ఢిల్లీలో కాశ్మీర్ నాయకుల చర్చలు

న్యాయరీత్యాలేదా పరిస్థితులరీత్యా కాశ్మీర్ పరిశీలనజరగాలని ఇండియా వైఖరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చలదృష్ట్యా నేడిక్కడ కాశ్మీర్ నాయకులు రాష్ట్రపతి డా॥ ప్రసాద్, ప్రధాని నెహ్రూ, ఇతర కేంద్రమంత్రులతో చర్చలు జరుపుతున్నారు. ఈసమస్యపై ఇండియావిధానం నిర్ణయించేందుకు రేపు కేంద్ర మంత్రివర్గం సమావేశమౌతున్నది.

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ పరిషత్ అధ్యక్షుడు డా॥ కరణ్‌సింగ్‌ను కలిశారు. ఆయన నిన్న ప్రధాని నెహ్రూను, శనివారం నాడు ఆజాద్, పంత్‌లను కూడా కలిసి చర్చించారు. కాశ్మీర్ విద్యామంత్రి జి-ఎం-సాదిఖ్ నేడిక్కడకు చేరి మౌలానా ఆజాద్‌తో మాట్లాడారు. సాదిఖ్ కాశ్మీర్ రాజ్యాంగ పరిషదధ్యక్షుడు కూడా- కాశ్మీర్ డిప్యూటీ హోంమంత్రి డి-పి-ధార్ కూడా ఇక్కడ ఉన్నారు.

కాశ్మీర్ సమస్యను న్యాయ బద్ధమైన రాజ్యాంగబద్ధమైన పద్ధతిలోగాని, నైతిక చర్యలతో స్థితిమంతుడ్వాగాని పరిష్కరించాలని ఇండియా [illegible] ఘాన్ని [illegible] కమిషన్ జనవరి [illegible] అంగీకరించి లేదుగను [illegible] అని ఆదేశించింది- కాశ్మీరియా సేనలు ఉండ [illegible] స్పష్టంగా గుర్తించ బడిం [illegible] ఇండియాలో కాశ్మీర్ [illegible] కాదని తేలుకున్నది- [illegible] పరిస్థితులూ అక్రమమూ అంగీకారానికి [illegible] సంఘం మన్నెన్నడూ పరిశీలించ లేదు- యు- ఎన్- మధ్యవర్తి జోసెఫ్ స్టాన్ దురాక్రమణ దారుని తేల్చడు- కాబట్టి కాశ్మీర్ ప్రజాభిప్రాయం కోరింపేయుండు దురాక్రమణ దారుని వైదొలిగించాల్సి ఉంటుంది అని నెహ్రూ అధికార ప్రకటన చెప్పడింది.

ఇలాకాదు పరిస్థితులనుబట్టి నన్ను పరిశీలించాలంటారా గత 9సంవత్సరాలుగా కాశ్మీర్‌లో జరిగిన అభ్యుదయాన్ని లెక్కగట్టాలని ఇండియా కోరుతున్నది. ఏజరిగినా ప్రస్తుత కాశ్మీర్ పరిస్థితిని అభివృద్ధి పరచేలా ఉండాలిగాని దిగజారిపోకుండా చేయడం అని కూడా తెలుపబడుతున్నది.

పొన్నతోటలో కొట్లాట

కాల్పులవల్ల ఒకనిమృతి

జమ్మలమడుగు, ఫిబ్ర 4

తూర్పు గోదావరి జిల్లాలోని పొన్నతోట గ్రామంలో నిన్న ఒక కొట్లాట జరిగింది. ఇందులో మారణాయుధాలుకూడా ఉపయోగించబడ్డాయి. అందువల్ల చిన్నమల్లయ్య అనువ్యక్తి చనిపోయినట్లు తెలుస్తున్నది.

పోలీసులు వెంటనే వెళ్ళి అరుగురను అరెస్టుచేశారు.

ఈ కొట్లాటకు కారణం తెలియరాలేదు- చనిపోయినవ్యక్తి కాల్పుల వల్ల చనిపోయాడట.

(ఎ. ఎన్. ఎస్.)

ఆర్థికమంత్రి శ్రీ కళాపెంకటరావు

ఈ నెల తేదీనుంచి 9వ తేదీవరకు వరంగల్ జిల్లాలో పర్యటించి 9వ తేదీరాత్రి తిరిగి హైద్రాబాదుకు వస్తారు.

వాణిజ్య పంటల్లో ఆంధ్రదే అగ్రస్థానం

నంద్యాల పరిశోధన కేంద్ర స్వర్ణోత్సవంలో డా॥ దేశముఖ్ అభిభాష

(మా ప్రత్యేక విలేఖరి)

నంద్యాల, ఫిబ్ర 4

"ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పంటలు పండించడంలో అన్ని రాష్ట్రాలకంటే అగ్రస్థానంలో ఉంది కాని రైతులు నరసైధరలు ఇతర దేశాలకు ఎగుమతి లేనందున అన్ని విధాల నష్టపడుతున్నారు. దానికి ముఖ్యకారణము రైతుసంఘాలు లేకపోవడమే. వారి ఆర్థిక పరిస్థితులు సక్రమంగా ఉండాలన్న సహకార సంఘాలద్వారానే పరిష్కారం కాగలదు" అని ఫిబ్రవరి 1న యిక్కడ జరిగిన వ్యవసాయపరిశోధనా కేంద్రం స్వర్ణోత్సవము ప్రారంభంచేస్తూ కేంద్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ వంజాబ్ రావు దేశముఖ్ ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ జి. వెంకటరెడ్డిగారు స్వాగతపత్రాన్ని సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ జి. వెంకటరెడ్డిగారు స్వాగతపత్రాన్ని సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖామంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు ప్రసంగిస్తూ యిలాంటి మహోత్సవ నంద్యాలలో జరుపడం రాయలసీమ చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విషయమన్నారు. ముఖ్యంగా రాయలసీమ కంతటికీ కేంద్రంగా నంద్యాల ఉంది. యిక్కడ రాత్రి పరిశోధనా కేంద్రం ఉండడమేగాక పేరుపెరగ, పొగాకు, మిర్చి యింకా తదితర వాణిజ్య పంటలు కూడా ఎక్కువగా పండించే జిల్లాలున్న విషయాన్ని.

ఆయన శ్రీ వంజాబ్ రావు దేశముఖుని పరిచయం చేశారు. శ్రీ జి. వెంకటరెడ్డిగారు స్వాగతపత్రాన్ని సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించ

[redacted]ధ్ర [redacted]తపరిషత్తు

బొంబాయిశాఖ

ఏడవ వార్షిక ఎన్నికలు

బొంబాయి, ఫిబ్రవరి 3

ఈ పరిషత్తుయొక్క ఎన్నికలు తేది 26-1-57 శనివారంనాడు కొత్తపేట తెలుగు మున్సిపల్ స్కూలులో హైదరాబాదునుండి కార్యనిర్వాహకులుగా వచ్చిన శ్రీ పి. లక్ష్మారెడ్డిగారి అధ్యక్షతన జరిగినవి. నూతన సంవత్సరానికి ఈ దినమున కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు, శ్రీ మురళం వాసుదేవమూర్తి పి. హెచ్-డి- ఉపాధ్యక్షులు, సాదుల పరనయ్య, శ్ర- కార్యదర్శి పత్రాచేంబేశ్వర్లు, సం- కార్యదర్శులు బొద్దల నర్సయ్య, కె- విశ్వేశ్వర్, కోశాధికారి సిరిసిల్ల లక్ష్మణ, సభ్యులు: శ్రీ దానరి లింగాచారి, శ్రీ సూరం శాలయ్య, శ్రీ బి- రామచంద్రం, శ్రీ సేర్ల సాయన్న, శ్రీ గొంగ శిద్ధిరాం, శ్రీ దండుపట్ల జగన్నాథం, శ్రీ దండుపట్ల దుబ్బరాజం, శ్రీ లింగాల పు వాసుదేవరాయణ, శ్రీ కిల్లా నారాయణ, శ్రీ కె- రాములు, శ్రీ ఎల్లారం శ్రీనివాసరాయణ.

బియ్యంధరలో పెరుగుదల

[redacted]న్ని దాచి ఉంచడం [redacted]ధాన కారణం

[redacted]త ఢిల్లీ, ఫిబ్రవరి 3

[redacted]న్న [redacted]గాలలో ఇటీ[redacted] [redacted]చ్చడానికి గల [redacted] బియ్యపు వ్యా[redacted]లు వీసిన [redacted]ట్ల లోకి [redacted]సిన భారం [redacted] ఉద్దేశం [redacted] మా[redacted]ట్ లోకి [redacted]న్ని పట్టను కోడము కారణం [redacted] యొక్క ధరలను తక్కువల్ల [redacted]చ్చునని స్పష్టపడుతున్నది. దక్షిణ భారతంలో వరి పంట బాగా ఉండటం, భారత ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించడానికుండా ఉండటానికి నిర్ణయించడం దేశం మొత్తంమీద బియ్యం ధరలు కొంగా తగ్గడానికి కారణమైనాయి.

ప్రభుత్వం వి దేశాల నుండి యొక్కువ ఆహారధాన్యం దిగుమతి చేసుకొంటుండటం వల్ల అగినంత ధాన్యం నిలువ చేయడానికి దేశీయ అవసరాలను ఆదుకోవడానికి వీలవుతుందని తలచ వచ్చును.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యము పంజాబీలు మరల తమ జీవితాన్ని పొందు యోగ్యతను పొందు కొనుట కొరకు ప్రసిద్ధ [illegible] డాక్టర్ చోపాక్ వారిచే [illegible] కావుము. డాక్టర్ గారు తమ 40 ఏండ్ల అనుభవము చేత వేల కొలది నిరాశ చెందిన యువకులను మరల జీవించుటకు ఉత్సాహపడ్డుటట్లు చేసిరి. ఈ సువర్ణావకాశము దేనిని లాభము పొందండి.

స్త్రీ, పురుషులకు గల గుప్త రోగములను కూడ నమ్మకముగా బాగుచేయగలరు.

సంప్రదింపు సమయములు: ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు-

(కుల్దీప్ మెడికల్ హాల్) కాంటన్మెంట్, బాగేఅమ్‌రోడ్, హైదరాబాద్-(ద)

మదీన దర్‌బార్ అగర్ బత్తి రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

దుర్ముఖి నం॥ మాఘ శు॥ పంచమి మ॥ 2-36 రేవ, తా. 4-6 మ॥ వ. 3-1 మొ; 4-46 వరకు. శ్రీ వసంతపంచమి, శూన్యతిథి ధనస్సులో రవి రా. 9-14.

ఔదార్యం

క్రయిస్తవమతం ఏసుప్రభువుతో కలసి వున్నది. ఇస్లాం మహమ్మద్ ప్రవక్తతో కలసివున్నది. హిందూ మతంలో అట్లా లేదు. భాగవతధర్మం కృష్ణునితో కలసివున్నది గాని హిందూ మతం రామ-కృష్ణులతో కలసి వున్నది. ఒక్క శివునితో హిందూ మతం కలిసిలేదు. సగుణ లేక నిర్గుణ ఈశ్వరాంశతో హిందూ మతం కలసి వున్నదనే వీలు లేదు. ఆ మాటకు వస్తే ఈశ్వరునితోనే కలిసి వున్నదనే అనడానికి వీలు గాదు. ఇంతటి ఔదార్యం గలది హిందూమతం.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఫిబ్రవరి [illegible]

మంగళవారము

విజయముతో ప్రారంభం

వ్యస్తుత సాధారణ యెన్నికలలో కాంగ్రెస్ పక్షము విజయముతో ప్రారంభించినది. బాన్సావాడ (నిజామాబాదు) శాసనసభ నియోజకవర్గమునుండి శ్రీమతి యల్లా ప్రగడ సీతాకుమారి పోటీ లేకయె న్నుకొనబడగలదు. ఈ యెన్నిక కాంగ్రెస్ పక్షానికి మంచి శుభశకునముగా నున్నది. చక్కగా ప్రారంభమైన కార్యమును సగము పూర్తి అయినదిగా భావించవలసినదని ఒకానొక లోకోక్తి. అందుచేత పోటీలేక యెన్నుకోబడిన యెన్నికతో ప్రారంభమైన కాంగ్రెస్ యెన్నికల ఉద్యమము యీసారి విజయవంతముగా సమాప్తము కాగలదని ఆశింపవచ్చును.

తెలంగాణమున ఒక శాసనసభ స్థానమునకు కాంగ్రెస్ అభ్యర్థి పోటీలేక యెన్నుకోబడనున్నట్లే సర్కారు జిల్లాలలోని రాజమండ్రి లోక సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి పోటీలేక యెన్నుకోబడనుండుట యీసారి కాంగ్రెస్ జైత్రయాత్రకు మిక్కిలి అనుగుణముగా నున్నది.

బాన్సావాడనుండి యెన్నుకోబడిన శ్రీమతి సీతాకుమారి హైదరాబాదువారికి సుపరిచితురాలు. ఆంధ్ర మహిళాభ్యుదయమునకు, ఆంధ్ర సుహృత్సామ్యవ్యాప్తికి తెలంగాణమున ఆమె శ్లాఘనీయముగా కృషి గావించియున్నది. ఆంధ్రోద్యమము యొక్క ప్రథమ దశ నుండి ఆమె ప్రజాసేవ జేయుచున్నది. ఇటువంటి శ్రీ సీతాకుమారిగారు పోటీలేక యెన్నుకొనబడుట అర్హులకు అభినందనీయము.

మాకు గ్రామాల నుండి వచ్చుచున్న వార్తల ప్రకారము ప్రతిపక్షాలు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీవారు జేయుచున్న ప్రచారమునకు ప్రజలు యేమాత్రము సుముఖులుగా లేరని స్పష్టముగా తెలియుచున్నది. కొన్ని గ్రామాల ప్రజలు వారిని తమ గ్రామాలలోనికి రావద్దని నిషేధ స్పష్టముగా చెప్పినట్లు వార్తలు తెలుపుచున్నవి. కమ్యూనిస్టు పార్టీ యొక్క యథార్థ స్వరూపము ప్రజలకు చక్కగా వెల్లడియైనది. అందుచేత ప్రజలను ఉపన్యాసాలచేత వశంచదులను చేసికొనుట సాధ్యము కాదు. ఇతర పక్షాలైన ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీ మొదలైనవారికి ఒక నిర్ణీతమైన కార్యక్రమము లేదు. కాంగ్రెస్‌ను దూషించుటయే పరమ ప్రయోజనముగా భావించుకొనుచున్న పక్షాలు అవి. సమర్థవంతమైన ప్రతిపక్షానికి మాత్రమే ప్రజలు సహాయము నేయవలసినదని కాంగ్రెస్‌ను అర్థించవలసిన పరిస్థితి యీ ప్రతిపక్షాలకు కలిగినదని చెప్పినట్లో అది వీరి యొక్క దక్షతకు మంచి నిదర్శనము.

ఈ నాడు దేశములో సుస్థిరస్థితిమై సమర్థవంతమైన పక్షము అఖిలభారత జాతీయ కాంగ్రెస్ ఒక్కటే. నేటి అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా అంతరంగికముగా దేశము యొక్క అభివృద్ధి దృష్ట్యా మన దేశానికి నాయకత్వము వహించగలిగిన సమర్థుడు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఒకరే. ఆయన నాయకత్వము దేశాభివృద్ధికి అత్యంత అవసరమై యున్నది. అందుచేత ఆయన నాయకత్వం వహించుచున్న కాంగ్రెస్ సంస్థలో అచంచల విశ్వాసమును ప్రకటించి, అందుకు నిదర్శనముగా కాంగ్రెస్ అభ్యర్థులకు సంపూర్ణ విజయము కలుగజేస్తే వోటర్లు తమ కర్తవ్యమును, బాధ్యతను చక్కగా నెరవేర్చ గలరని ఆశించవచ్చును.

కాకినాడలో ప్రశాంతత

హైదరాబాద్, ఫిబ్ర 4

గత కొద్దిరోజులుగా కాకినాడ పట్టణంలో కనబడిన ఉద్రిక్తత తగ్గుతున్నది. నిన్న ఎట్టి సంఘటనలూ జరగలేదు. అయినా 144వ సెక్షన్ కొనసాగుతున్నది.

అరెస్టు చేయబడివున్న కార్మిక నాయకుడు శ్రీ సి. వి. కె. రావు పట్ల సానుభూతి సూచకంగా పాకీవారు సమ్మె జేశారు.

జనవరి 29వ తేదీన ఒక విద్యార్థిని, పాపు వానికి ఉన్న జరిగిన వివాహం ఈ కలతలకు కారణం- అతనివాత ఆ పాపపై విద్యార్థులు దాడిచేయడం, పోలీసులు వారిని చెదరగొట్టడం జరిగింది. కొందరు పోలీసులకు విద్యార్థులు రాళ్ళుదువ్వడంవలన గాయాలు తగిలినవి.

నాల్గవశ్రేణి ఉద్యోగుల సంఘ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 2

కాకినాడలో ఫిబ్రవరి 10వ తేదీన ఆంధ్రలోని నాల్గవతరగతి పెద్దాపీల సమావేశం జరుగనున్నది. ఆ సమావేశానికి హైదరాబాదు పెద్దాపీలప్రతినిధిగా సంఘ ఉపాధ్యక్షులైన శ్రీ పి. ఆదామూగారు ఆహ్వానింపబడ్డారు. ఈ సమావేశంలో, ఆంధ్ర హైదరాబాదు పెద్దాపీ సంఘాల విలీనీకరణకు తీర్మానం జరుగనున్నది. శ్రీ ఆదామూగారు ఈ సమావేశంలో పెద్దాపీల భవితవ్యానుకూలమైన కొన్ని తీర్మానాలు కూడా ప్రతిపాదింపనున్నారు.

వ్యవసాయోత్పత్తుల హెచ్చిస్తేనే దేశసౌభాగ్యం

నంగారెడ్డి పట్టణ మునిసిపల్ కమిటీ నూతన భవనాలు ప్రారంభించిన నన్నపనేని

సమాధానమిస్తూ గవర్నర్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్ర 4

"మనది వ్యవసాయ ప్రధానమైన దేశం, వ్యవసాయోత్పత్తుల హెచ్చించడం జాతి సౌభాగ్యంతో తులతూగడానికి దోహదం చేయగలదు."

నంగారెడ్డి పట్టణ మునిసిపల్ కమిటీ మొన్న నూతనంగా నిర్మించిన నన్నపనేని భవనాన్ని సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు. ప్రజల జీవన ప్రమాణం హెచ్చినకొద్దీ సంతోషం, సుఖ శాంతులు ఉంటాయని గవర్నర్ అభిప్రాయపడినారు.

"1954 నుండి వ్యవసాయ ఉత్పత్తుల హెచ్చించే ఆవశ్యకతను నేను ఆంధ్రప్రజలకు తెలుపుతూనే ఉన్నాను. వారు కష్టించి కార్యక్షేత్రంలో పనిచేయడంద్వారా నా నలహాను పాటిస్తున్నారనే నమ్మకం నాకు కలిగింది. గత తెలంగాణాకన్నా ఆంధ్ర ప్రాంతం ఎక్కువ అభివృద్ధిచెంది ఉన్నదనేందానికి కారణం వారు కనబరచిన టీమ్ స్పిరిట్ కార్యక్షేత్రంలో వ్యక్తపరిచడం, నేడు ఆంధ్ర తెలంగాణాలు రెండూ ఐక్యమైనయి కాబట్టి ఆంధ్ర స్థాయికి తెలంగాణా వచ్చేలా కృషిచేయాలి," అని గవర్నర్ అన్నారు.

కలసికట్టుగా నిశ్చయించి పనిచేయాలని ప్రజలకు గవర్నర్ ఉద్బోధించారు. పరిపాలకి ప్రభుత్వంపై ఆధారపడటం సరికాదని ప్రభుత్వం రోడ్లు, రైళ్ళు అస్పత్రులవంటి ఎన్నో సౌకర్యాల కల్పించవలసి ఉన్నదని వ్యవసాయోత్పత్తుల హెచ్చించడానికి ముందుకు వచ్చి కష్టించి పనిచేయడమే ప్రజల ధర్మమని అన్నారు.

గవర్నర్ ఇక్కడ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కేంద్రాన్ని, కోళ్ళ పెంపకం కేంద్రాన్ని, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకు, గ్రామీణ కళలు, చేతి పనుల కేంద్రం, చేనేత సహకార సంఘం, మ్యూజియం, వైద్య ఆరోగ్య యూనిట్‌ల తనిఖీచేశారు.

ఇస్మాయిల్ ఖాన్ పేరుపెద్ద పజలు రోడ్డు నిర్మాణానికై సేకరించిన రు. 4 వేల పరిహారాన్ని జైరామ్‌రెడ్డి ఎం-ఎల్-ఎ- గవర్నర్‌కు సమర్పించారు. ఇందుకు గవర్నర్ ప్రజలను అభినందిస్తూ కమ్యూనిటీ ప్రాజెక్టు ఫండ్‌నుండి రు. 6 వేలు ఇవ్వబడగలదని అన్నారు. తర్వాత [illegible] పంచాయత్‌ఘర్ బాలికల [illegible]లను దర్శించారు. పిల్లల [illegible] వృత్తి పనుల [illegible] ప్రారంభోత్సవం చేశారు.

సూతనసంఘ వ్యవస్థకు వైద్యుల పాత్ర

ప్రముఖమైనదని మంత్రి శ్రీ వి.బి. రాజు వివరణ

హైదరాబాద్, ఫిబ్ర 4

గాంధీ మెడికల్ కాలేజీ స్వర్ణోత్సవ పార్టీకోత్సవాలందు రెండవ దినం నాల్‌సర్ వద్ద గతరాత్రి శాస్త్రీయ వాణిజ్య పరిశ్రమల మంత్రి వి. బి. రాజుగారు ప్రసంగిస్తూ దేశ స్వరూపం తీవ్రగతిన మారి క్రొత్త సాంఘిక వ్యవస్థ ఏర్పడుచున్నదని మనుష్యుని మనస్తత్వానికు, వ్యాధి పీడన తీరుండా చేయుటకై వైద్య వృత్తిలో ఉన్నవారు సర్దుకోవలసిన పాత్ర ప్రముఖమైనదని తెలిపారు.

అనంతరమ్ ప్రొఫెసర్ డా॥ రంగారెడ్డి మంత్రి [illegible] ఈ కళాశాల ఏర్పడటంలో డాక్టర్ కె.ఎస్. వ్యాస్ చేసిన అధిక కృషి తేలారని [illegible] సంస్థలు, విద్యార్థులు కోరిన [illegible] శాలతో ఇది ప్రారంభించి బడినదని తీరు తోలిదశలో 40 మంది [illegible] విద్యార్థులు ఉండేరని ఇప్పుడు [illegible] సంఖ్య 500 వరకు పెరిగినదని ఇందు 40 మంది విద్యార్థినులుగూడా [illegible] రని వివరించారు. ఈ కళాశాలలో తగిన హంగులు సౌకర్యాలు లేకపోయినా అధ్యాపకులు విద్యార్థుల పరస్పర సామరస్యతతోకూడి స్వయంగానే నడుస్తున్నదని అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యములో ప్రతిపక్షం పాత్ర

శ్రీ జయప్రకాశ్ నారాయణ వివరణ

పూనా, ఫిబ్ర 4

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడొక ప్రకటనలో దేశ పునర్నిర్మాణంలో ప్లానింగ్ ఎంత అవసరమో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలో ప్రతిపక్షాన్ని నిర్మించడంకూడ అంత అవసరమని పుర్తుచేశారు- జాతీయ నాయకుడైనవాడు రెండితిపై నా దృష్టి కలిగి ఉండాలని ఆయన అన్నారు-

ప్రధానినెహ్రూ జాతీయ నాయకుడుగా వ్యవహరిస్తూ దేశంలో ప్రతిపక్షాన్ని నిర్మించడంలో సహాయపడాలని తన చెవుసారై ప్రసంగంలో నాను వివరించిన అంశాన్ని ఆయన తిరిగి పేర్కొని దానిపై శ్రీనెహ్రూ కుడ్రానులో వెలిబుచ్చిన అభిప్రాయం పై జయప్రకాశ్ యిలా అన్నారు: "ఈసూచనను హేళన చేయాలని ప్రధాని భావిస్తే అయనలా చేయవచ్చును. అయిన నిర్మాణాత్మక విధానాలదృష్ట్యా గాక ఎన్నికల ప్రచారదృష్ట్యా అలా చేసి ఉండవచ్చును. కాని ఎన్నికల ప్రచారంలో నాకు శ్రద్ధలేదు"

"ప్రజాసోషలిస్టు పార్టీ ప్రస్తుత కాంగ్రెసు స్థాయిలో ఉన్నా మంచి ప్రతిపక్షం యొక్క ఆవశ్యకతను నేను పేర్కొనేవాడిని.

"మంచిగానైనకానీ భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామిక విధానాన్ని ఎంచుకొన్నది. ఇది ప్రజాస్వామ్యంలో ఉత్తమార్థతి అని వ్యక్తిగతంగా నేను భావిస్తాను. అయితే అది వేరు విషయం.

"కాంగ్రెసుపక్షం సక్రమంగా నడిచేటట్లు చూడడానికి చక్కని ప్రతిపక్షం అవసరం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చాలా అవసరం. సోషలిస్టుగా నేను బ్రిటిష్ లేబర్ పార్టీని అభిమానిస్తాను- అయితే లేబర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కన్సర్వేటివ్ పార్టీ ప్రతిపక్షంగా వ్యవహరిస్తుండడం వల్ల కన్సర్వేటివ్ పార్టీ లేబర్ పార్టికి మాడ ప్రత్యేకం.

"గత 10 సంవత్సరాలుగా దేశములో కాంగ్రెసు పార్టీ ఏకపక్ష ప్రాధాన్యతను వహించి ఉన్నదని శాసన సభలలో దానికి పెద్ద మెజారిటీ ఉంది. ఈపరిస్థితి కొనసాగడం దేశ లో ప్రజాస్వామ్య పరిపోషణకే ప్రమాదకరం. ఈ పరిస్థితిని మార్చే కార్యక్రమ పద్ధతి ఎన్నికలలో ప్రజలది.

"ప్రతిపక్షాన్ని నిర్మించడం కాంగ్రెసుపార్టీ శ్రేయస్సులో ఒకటని నేనన్నమాట చెప్పలేదు. శ్రీ నెహ్రూ దేశంలో అద్వితీయమైన స్థానంలో ఉన్నారు. ఆయన కాంగ్రెసు పార్టీ నాయకునికంటే గొప్పవారు. ఆయనను ప్రజలు కాంగ్రెసు నాయకుడుగా గాక జాతీయ నాయకుడుగా పరిగణిస్తారు. తాదువలన ప్రతిపక్షం తన కాళ్లపై తాను నిలబడుటకు దగా పండిట్ నెహ్రూ) దానికి సహాయపడాలని నేను నూచించాను-

"ఇతర వ్యక్తి అభిప్రాయం పట్ల సానుభూతిని చూపి ప్రతిపక్షం పట్ల ఉదారతతో వ్యవహరించాలని నేను సూచిస్తున్నాను. ఎదోప్రభావానికి లోనై నేనిలా చెప్పలేదు. నేను ఎన్నికల పిచ్చివాడను కాదు. నాకు ఎన్నికలపై ఆసక్తి లేదు. నేను ఎన్నికలలో పాల్గొనడం లేదు. అధికారం [illegible] అధికారం [illegible] ప్రతిపక్షంగా వ్యవహరిస్తుండడం వల్ల కన్సర్వేటివ్ పార్టీ లేబర్ పార్టికి మాడ ప్రత్యేకం.

ఎందుకైనా సిద్ధం కావాలి

కాశ్మీర్‌నుగూర్చి ఇందిరాగాంధి

రాజకోట, ఫిబ్రవరి 3

కాశ్మీర్ సమస్యవల్ల ఎటువంటి పరిస్థితులొచ్చినా ఎదుర్కొడానికి అందరూ సిద్ధంగా ఉండాలని శ్రీమతి ఇందిరాగాంధీ యిక్కడ ఒక ఎన్నికల ప్రచార సభలో హెచ్చరించారు.

మన పొరుగు రాజ్యాలన్నింటితో స్నేహభావాన్ని నెలకొలిపినప్పటికీ ఒక పొరుగు రాజ్యం దురదృష్టవశాత్తు కాశ్మీర్ సమస్యపై దురాక్రమణ తత్వంతో వ్యవహరిస్తున్నదని ఆమె పేర్కొన్నది. కొందరు శాంతిస్థాపనీల ప్రవర్తనలను నిరసిస్తూ ఇండియాలో ప్రదర్శనలు జరుపడాన్ని ఆమె నిరసించింది.

మన భావాలకు, ప్రవర్తనలకు ఇతర ప్రపంచ రాజ్యాల్లో ఎంతో ప్రభావం ఉంటుందని మనం గ్రహించాలని ఆమె కోరింది.

నిన్న యిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇందిరాగాంధీ కాశ్మీర్ సమస్యపై భారత దేశ యథార్థ వైఖరిని ప్రదర్శించాలని విజ్ఞప్తి చేసింది.

ఆమె భావనగర్‌లోకూడా ఒక సభలో ప్రసంగించి అప్పటికప్పుడు కాంగ్రెసను బలపరుస్తూ 1751 మంది యువకుల సంతకాలను సేకరించింది.

ప్లెబిసైట్ జరిపితే పోర్చుగీసుపాలనను గోవా ప్రజలు వ్యతిరేకించగలరు

అక్కడపోలీసురాజ్యం కొనసాగుతున్నదని విడుదలై వచ్చిన మధులిమాయే వివరణ

బెల్గాం, ఫిబ్రవరి 3

గోవా ప్రజలకు స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశాన్నిచ్చినట్లయితే పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా వారు ఓటుచేయగలరని మరో 32 గురు భారతీయ సత్యాగ్రహులతోబాటు పోర్చుగీసు అధికారులచే విడుదల చేయబడి నిన్న సాయంత్రమే గోవా నుండి యిక్కడికి వచ్చిన సోషలిస్టు నాయకుడు శ్రీ మధు లిమాయే అన్నారు.

గోవా పోలీసు రాజ్యంగా ఉన్నదని శ్రీ లిమాయే యూ-పి-ఐ-కి లేఖరి కిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. భారతీయ సత్యాగ్రహులు గోవా విమోచనోద్యమంలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. గనుక వారి కార్యక్రమం, వారు చేసిన త్యాగాలు వ్యర్థం కావని ఆయనన్నారు. ఆసియా, ఆఫ్రికా దేశాలపై 400 సంవత్సరాలుగా తెల్లవారు చేస్తున్న ఆధిపత్యానికి యిక స్వస్తి జరుగుతుందని, గోవాకూడ విముక్తంగా తప్పదని ఆయనన్నారు.

సామ్రాజ్య వాదులు ఎదిరిస్తే పోరాడటంలో ప్రజలవలెనే బలహీనులు కూడ యిప్పుడు ప్రయోగించాలని ఆయనన్నారు. భారత జాతీయులు ప్రారంభించిన సత్యాగ్రహోద్యమం గోవా ప్రజలపై చాల ప్రభావాన్ని చేసినదని ఆయనన్నారు. దీనికితోడు పోర్చుగీసు అధికారుల క్రూరచర్యలు కూడ ప్రజల్ని ఉత్తేజపరుస్తున్నవి-

గోవా జైళ్ళలో ఖైదీల పరిస్థితి చాలఅధ్వాన్నంగా ఉన్నదని ఆయనన్నారు- ఒకచిన్న గదిలో 60నుండి 70దాకు ఖైదీలను ఉంచడం విదేశీ పత్రికా విలేఖరులతో సహా కాంపుండీ చూశారు- భారతీయ ఖైదీలకు వార్తా పత్రికలు అందజేసేవారు కాదు- వారికి వచ్చే ఉత్తరాలను సెన్సార్ చేసి చాలఆలస్యంగా అందజేసేవారు-

కొందరు భారతీయ ఖైదీలు ఈజిప్టు కౌన్సిల్ ఖలీల్ వచ్చినప్పుడు ఈ పరిస్థితులన్నీ వివరించిన కారణంగా వారిని చీపటిగా ఉండే ఒక చిన్న గదిలో చేశారని ఆయన చెల్లడించారు-

అనుండాపోర్టుజైలులో సుమారు 150 మంది గోవాన్లయిన ఖైదీలున్నారనీ, ప్రతిరోజూ క్రొత్తగా వాలు ఉండినఅరెస్టు చేస్తున్నారనీ, మొత్తం గోవా అంతా భయంకరమైన వాతావరణంలో ఉన్నదనీ ఆయనన్నారు. వీరందరినీ పోర్చుగీసు అధికారులు త్వరలో విడుదల చేస్తారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలది కాంగ్రెసు ఒక్కటే

మురార్జీదేశాయ్ వివరణ

[illegible] (హైదరాబాద్), ఫిబ్ర [illegible]

శ్రీ మురార్జీదేశాయ్ [illegible] ఎన్నికల సభలో [illegible] కాంగ్రెసు [illegible] భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికు సౌభాగ్యాన్ని [illegible]గలదన్నారు.

ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ పంత్ మెహతా మరో ఎన్నికల సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్, గోవా సమస్యల్ని పరిష్కరించలేకపోయిన సంఘటనకు కాంగ్రెసు పార్టీని విమర్శించారు. నిజానికి దక్షిణాఫ్రికాలో నివసించే భారతీయుల సమస్యల విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని కూడ ఆయన విమర్శించారు.

ఇండియాలో లినికరణకు ప్రజల హర్షం

కాశ్మీరీయుల వైఖరిపై బ్రిటిష్ జర్నలిస్టుల వెల్లడి

శ్రీనగర్, ఫిబ్రవరి 4

"డైలీ ఎక్స్‌ప్రెస్"కు చెందిన స్టెఫెన్ హార్పర్, "డైలీ మెయిల్"కు చెందిన రిచర్డ్ గ్రేనాగ్ అనే యిరువురు బ్రిటిష్ జర్నలిస్టులు నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ యింతవరకూ తాము కలుసుకున్న ప్రజలలో కాలమంతా కాశ్మీర్ భారత దేశంలో విలీనం కావాలని కోరుతున్నారనీ, ఈ విషయమై వారు చాల సంతోషంగా ఉన్నారనీ అన్నారు-

భారత దేశంలో కాశ్మీర్ విలీనరణను గురించి వార్తలు పంపించడానికి తాము కాశ్మీర్ వచ్చినట్లు వారు చెప్పారు-

50 గ్యాలన్ల దొంగసారా పట్టుబడి

విజయవాడ, ఫిబ్రవరి 4

విజయవాడ పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ సి- రాజమేంద్రరావు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు కైమ్ బ్రాంచి వి- ఎస్- రాజమేంద్రయ్యగారలు గురువారం నాడు ఆకస్మికపట్ట వెళ్ళి 50 గ్యాలన్ల దొంగ సారాయిని పట్టుకొన్నారు- ఈ సందర్భంలో ఆరుగురు అరెస్టు చేయబడినారు- దర్యాప్తు సాగుతున్నది-

వాడవేళ్ళవ్యాపారరులు

గుల్జారుచ్చయ్యగారి
బెంకటేశం కమీషన్ ఏజంటు
సెలిపోకు నం. 4941
(పళ్ళాలు రేట్లు)
హైదరాబాద్, -42 1957

120 కేజీల బస్తా ఇంగ్లీషు		
దొడ్డం బియ్యం	72 8-0	57-8 0
సంబల్లు కొ॥	56 8-0	58 0 0
సంబల్లు తూ॥		
సాంబల్లు కొ॥	63-0-0	65 0 0
సాంబల్లు తూ॥	73 0-0	77-0-0
నూకలు	35-0-0	42 0-0
జరంగల్ సాంబా॥	75-0-0	80-0-0
వర్రంగల్ సాంబా॥		66 0-0
కందులు పెద్దవి	43-0-0	46-0-0
కందులు సన్నవి	40-8-0	41-0-0
మినుములు	58 0 0	62-10-0
పెసలు		47 8-0
శెట్లం	39-12-0	41-0-0
శెట్లబొన్నలు	33-0-0	64-0-0
పప్పుబొన్నలు		41-0-0
